
వివరాలు లోపలి పేజీలలో

**వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 12 ఏప్రిల్, 2026 | పేజీలు : 06

# అమరుల ఆశయాల కోసం కార్యకర్తలు పునరంకితం కావాలి




## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు

**ప్రజాపక్షం/మునుగోడు:** పేద ప్రజల హక్కుల కోసం పోరాడి అమరులైన వీరుల ఆశయ సాధనకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని పులిపలుపుల గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి కంభంపాటి వెంకటయ్య స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో స్వార్థ రాజకీయాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వెంకటయ్య వంటి నిస్వార్థ నాయకుల ఆలోచనలు మరింత అవసరమని అన్నారు.పేదల పక్షాన అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొని,చివరి వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి జీవించిన నాయకుడు వెంకటయ్య అని ఆయన కొనియాడారు.నీతి,నిజాయితీకి ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గురి నరసింహ,గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,బి.లాలయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, కాగిత వెంకన్న,బండమీది యాదయ్య, మాజీ జెడ్‌పిటిసి గోస్కొండ లింగయ్య, శాఖ కార్యదర్శి బొల్గురి ఎల్లయ్య పాల్గొన్నారు.

# ప్రమాదకర కల్వర్టు వద్ద లారీ బోల్తా

## కొట్టొచ్చినట్టు కనిపించే అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గజ్వేల్ భువనగిరి ప్రధాన రహదారి వెంట ఉండే ప్రమాదకరమైన కల్వర్టుల వద్ద,వీరారెడ్డి పల్లి అంజన్నగట్టు ప్రాంతం వద్ద నిత్యం అనేక ప్రమాధాలు జరుగుతూనే ఉన్నాయి.నిత్యం అతి పెద్ద వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి ఏడాదిపొడుగునా రక్తమోడుతూనే ఉన్న అట్టి రహదారి హైవేపై ప్రమాధాలు నివారించే అధికారులు, నివారణ చర్యలు చేపట్టకుండా మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్టగా కనిపిస్తుంది. గతంలో ఎన్నో సార్లు డేంజర్ కల్వర్టుల,అత్యంత భయంకరమైన మూలమలుపులు,ఎత్తైన ప్రదేశం వల్ల ఎన్నో యాక్సిడెంట్లు జరిగాయి.తాజాగా శనివారం ఉదయం వాసాలమర్రి రైస్ మిల్ సమీపంలో ఇరుకైన కల్వర్టు వద్ద ప్లాస్టిక్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాకొట్టింది.అదృష్టం కొద్ది ప్రాణ నష్టం జరగలేదు కానీ,గంటలకొద్దీ రాకపోకలకు అంతరాయం కలిగింది.ముల్కలపల్లి,సంగ్యతాండ మధ్యలో ఉన్న కెనాల్ వద్ద, పల్లెపహాడ్ స్టేజీ వద్ద,ముఖ్యంగా వాసాలమర్రి,తీర్మాలపురం కల్వర్టుల వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల భారీవాహనాలు,అతివేగంగా ప్రయాణిస్తున్న సమయంలో అక్కడ ముందస్తు హెచ్చరికగా పెద్ద సైజులో రేడియం బోర్డులు లేకపోవడంతో ప్రమాధాలు చోటుచేసుకుంటున్నాయి. ఇకనైనా ఎన్ హెచ్ హైవే అధికారులు రోడ్డు సమస్యలపై దృష్టి సారించాలని,ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని రోడ్డు వెంట ప్రయాణించే ఆయాగ్రామాల రైతులు,ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు,ప్రజా పాలకులు చొరవతీసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రమాదకరంగా మూల మలుపులు

## ప్రమాదకరంగా మూల మలుపులు

### గరిడేపల్లి-కల్మల్ చెరువు రోడ్డు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం మూలమలుపులతో ప్రమాదాలు

### పట్టించుకుని ఆర్అండ్‌బి, పోలీస్ యంత్రాంగం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గరిడేపల్లి మండల కేంద్రం నుండి కల్మల్‌చెర్వు వెళ్తున్న ప్రధాన రహదారిపై ప్రమాదకర మూలమలుపులు ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ఈ రహదారిపై ఒక కిలోమీటర్ వ్యవధిలో జడ్పి ఉన్నత పాఠశాల వరకు మూడు ప్రమాదకర మూలమలుపులు ఉండటంతో వాహనదారులు ప్రతిరోజు ఆందోళనకర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. శనివారం రోజు బక్కమంతులగూడెం నుండి ధాన్యంలోడుతో బొత్తలపాలెం వెళ్తున్న ట్రాక్టర్ కల్మల్ చెర్వు రోడ్డులోని పాఠశాల వద్దనున్న మూలమలుపులో ఓ బైకు రావడంతో దానిని తప్పించబోయిన మూలమలుపుల వద్ద ధాన్యం లోడు బొల్తా పడింది. అదృష్టవ శాత్తు ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేకపోయినప్పటికీ ధాన్యం మొత్తం నేలపాలైంది. ఈ ప్రాంతాలలో గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి. ప్రజలు, వాహనదారులు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రోడ్డు నిర్మించిన అర్అండ్‌బి అధికారులు వాహన చాలన నియంత్రణ బాధ్యత వహించే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర మూలమలుపులో హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల వేగనియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లుఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. ప్రమాద మూలమలుపులో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు వేగ నియంత్రణ ఏర్పాటు చేపట్టాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/చివ్వెంల:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటిచైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని గుంజలురు గ్రామంలో ఐకెపి (ఇందిర క్రాంతి పథకం) ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లికొండ సైదులు, ఉప సర్పంచ్ దొనకొండ పావని మహేష్, వార్డు సభ్యులు సైదులు, ఎఇవో మానస, ఎపిఎం వెంకయ్య, సిసి సైదులు, దొనకొండ వీరయ్య, పెద్ది అంజయ్య పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ డివిజన్ ఆఫీస్ సబార్డినేట్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ డివిజన్ ఆఫీస్ సబార్డినేట్ (ఆర్డీవో, అర్అండ్‌బి, సబ్ రిజిస్టార్, ట్రెజరరీ, హస్టల్ వెల్ఫేర్, వెటర్నరి) నూతన కమిటిని శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరపంగు కాశయ్య, ఉపాధ్యక్షులుగా యర్రగొర్ల నర్సింహా, కార్యదర్శిగా ఎస్‌కె జానిమియా, కోశాధికారిగా గుండు సైదులు, ఉప కోశాధికారిగా షేక్ నాగుల్‌మీరా, సలహాదారుగా రాంబాయమ్మ, కమిటి సభ్యులుగా వెంకటేశ్వర్లు, జ్యోతి, నాగులు, బాలసైదులు, మల్లయ్య, మదార్‌సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ సబార్డినేట్ సంఘం జిల్లా అధ్యక్షులు జనకి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పడిసిని పుల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రామన్నగూడెం స్టేజీ వద్ద నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చందాదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ అరాల శైలజ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి, ధారవత వీరన్ననాయక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌పాల్గొన్నారు.



## మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం) :** మండల కేంద్రంలో ఎమ్మార్పియస్,ఎంఎస్పీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ పాల్గొన్నారు.



## రైతు జీవితంపై ముప్పేట దాడి : జూలకంటి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్న జీవితంపై పాలకుల విధానాలు ముప్పేట దాడి జరుగుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం రైతు సంఘం కార్యాలయంలో ఏఐకేఎస్ ఆవర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని సంఘం జెండాను ఎగురవేసి మాట్లాడారు. స్వామినాదన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో దేశ వ్యాప్తంగా అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు. రాబోయే కాలంలో రైతాంగం వైపు నిలబడి సామాజిక న్యాయం కోసం పోరాడుతామన్నారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లేష్, గౌతంరెడ్డి, పరుశురాములు, వెంకటయ్య, దేవయ్య, సత్యనారాయణరావు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ఎండ తీవ్రత కారణంగా పనిగంటలు తగ్గించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మున్సిపల్ కార్మికులకు ఉదయం ఐదు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పని చేయించాలని ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలి చాల ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందని, ఒంటి గంట వరకు పని చేయడం వల్ల నడి ఎండలో ఇంటికి వెళ్లే సరికి సమయం మధ్యాహ్నం రెండు గంటలు అవుతుందని, వండుకుని తినడానికి 3 గంటలు అవుతుందని బిఆర్‌టియు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు. శనివారం తెల్లవారుజామున జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ వద్ద మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా కార్మికులకు వడదెబ్బ తగలకుండా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ ఇవ్వాలని, తాగునీటి వసతి కల్పించాలని, పని సమయం కుదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగమ్మ, యాదమ్మ, గట్టు నరేష్, వెంకటాద్రి, శ్వేత, సతీష్, బిక్షం, నాగయ్య, బక్కమ్మ, మదు, దేవదానం, లింగమ్మ, కోటమ్మ, శ్యామల, లచ్చమ్మ, సుజాత, కస్తాల నరేష్, నాగార్జున, జానమ్మ, నాగరాజు, క్రాంతి పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలోని సన్‌షైన్ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థిని ,విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న ఫ్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైమరీ విద్యాభ్యాసాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతున్న కారణంగా వారు ప్రైమరీ విద్యాస్థాయిలోనే క్రమ శిక్షణ , ఆలోచన విధానం ,నడవడిక అదే విధంగా చదువులోను ముందంజలో ఉంటూ సన్‌షైన్ పాఠశాల పేరును దినదినాభివృద్ధి చేయాలని అన్నారు. తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మావెంకన్న, ప్రిన్సిపాల్ రవికాంత్ , కార్యక్రమ నిర్వహకులు రమేష్, లతీఫ్ పాష ,ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం అని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డులోని పసునూరి రఘుమారెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్, ఎస్‌వి మార్బుల్స్ సైదులు, ముచ్చర్ల కరుణాకర్, ఊరే నరేష్, బొడ్డుపల్లి మల్లిఖార్జున్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.





## నల్లగొండ డంపింగ్ యార్డ్ సందర్శన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ మున్సిపల్ కార్పోరేషన్‌లోని డంపింగ్‌యార్డును నల్లగొండ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నల్లగొండ డంపింగ్‌యార్డులోని చెత్త రీసైక్లింగ్ మిషనీరిని పరిశీలించి పరికరాల పని విధానం, దాని నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో మిర్యాలగూడ డంపింగ్‌యార్డులోని చెత్త అంతా రీసైక్లింగ్ చేసి చెత్తను తొలగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ సుధాబాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డీఈ వెంకన్న, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మోడి ప్రభుత్వం దేశంలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధానాలను రూపకల్పన చేస్తున్నారని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. ఈనెల 21న జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను చంద్రాపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు ఈ దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని విమర్శించారు. ఈనెల 21న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా ఐఎఫ్‌టియు జాతీయ కార్యదర్శి పి.ప్రసాద్ హాజరవుతున్నారని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంటా నాగయ్య, కునుకుట్ల సైదులు, బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, దేసోజు మధు, పుల్లూరి సింహాద్రి, మున్న అశోక్ పాల్గొన్నారు.

## రూ. 20వేలు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చండూరుః** నల్లగొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన బరిగెల రవి కుమారుడు బరిగెల శివమణి వర్మ పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొన్న బరిగెల శివమణి వర్మ ఆటలు ఆడుతున్న సమయంలో నడుము దగ్గర బెనికి కొద్ది రోజులు తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. కొద్ది రోజులకు కోలుకున్న తర్వాత బైక్ పై నుండి కింద పడడంతో నడుముకు కాళ్లకు మధ్యల ఉండే యాక్షన్ బాల్ పక్కకు జరిగినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సర్జరీ చికిత్స కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతికి బయలుదేరుటకు ఆర్థిక సమస్య ఉన్న కారాణంగా శివమణి వర్మ తండ్రి రవి టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామిరెడ్డి (టామన్న)ని సంప్రదించి విషయం తెలియపర్చగా వెంటనే స్పందించిన వెంకట్రామిరెడ్డి ఫౌండేషన్ సభ్యులైన పెసర్ల హరీష్ ,ముక్కాంల రాజును బాధితుడి దగ్గరకు పంపించి ఆసుపత్రి ఖర్చు నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఫౌండేషన్ సభ్యులు గిరి శివ, సిహెచ్ మోహన్ , సిహెచ్ వెంకన్న, పంకర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కాన్వకేషన్ డే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం యూకేజి, 5వ తరగతి విద్యార్థులకు కాన్వకేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్య అనేది విద్యార్థి భవిష్యత్తుకు పునాది వంటిది అని అన్నారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ పరిధిలోని అవుట్‌డోర్ పరిధిలోని 11కేవి కోదాడ పట్టణ 3వ ఫీడర్, ఇండోర్ సబ్‌స్టేషన్ 11కేవీ, శ్రీమరాన్నారాయణ కాలనీ ఫీడర్, బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ వైర్లకు అడ్డు వస్తున్న కోమ్మల తొలగిసస్తున్నందున పట్టణ పరిధిలోని నయానగర్, శ్రీమన్నారాయణ కాలనీ, రెడ్‌చిల్లీ బ్యాక్‌సైడ్, లక్ష్మి పురం కాలనీ పరిదిలో ఆదివారం ఉదయం 8 గంటల నుం డి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాణో నరసింహనాయక్ శనివారం తెలిపారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన శివగళ్ల జ్ఞానేశ్వర్ అనారోగ్యంతో మృతిచెందగా భౌతిక దేహానికి గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పూల మాలవేసి నివాళులు అర్పించి ఆకుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్‌లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, వరికుప్పల స్వామి పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఇస్లాంపురం సెక్టార్ పరిధిలో సుభాష్ నగర్2 అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కె.నాగమణి మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుంచి రెండేండ్ల వరకు ఎత్తు, బరువును పరిశీలిస్తు ఉండాలన్నారు. చిన్నారులకు సరైన పోషకాహారం అందించినట్లయితే రోగనిరోదక శక్తి అలవరుడుతుందన్నారు. ప్రతి రోజు గర్భిణీలు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని, పాలు, గుడ్డు, ఆకుకూరలు ఆహారంగా తీసుకోవాలన్నారు. సకాలంలో వ్యాది నిరోదక టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు చిన్నమ్మ, నర్మద, లత, హెల్పర్లు మంగమ్మ, చంద్రకళ, విజయలక్ష్మి, గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# ఉదయం మూడు గంటలకే నీటి యుద్ధం



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు లేబర్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రమైంది.కాలనీవాసులు ప్రతిరోజూ తెల్లవారుజామున మూడున్నర గంటలకే లేచి నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఒకే పైపుకు రెండు ఇళ్ల చొప్పున ఆధారపడాల్సి రావడం, అందులోనూ నీటి ప్రవాహం చాలా సన్నగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు సరిగా రాకపోవడంతో పెద్ద పాత్రలు ఉపయోగించలేక, చిన్న చిన్న పాత్రలతోనే నీటిని సేకరించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.దీంతో సమయం వృథా కావడంతో పాటు దైనందిన జీవితం దెబ్బతింటోందని తెలిపారు. ఉదయం మూడున్నర గంటలకు లేచినా చాలాసార్లు నీరు రాక నిరాశే మిగులుతోందని, ఒకే పైపుకు రెండు ఇళ్లను అనుసంధానం చేయడం తమకు శిక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించి సరైన నీటి సరఫరా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వికలాంగుల ఆపద్బాంధవుడు రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళా శిశు, వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉద్యోగాలలో 4శాతం,ఉన్నత విద్యలో 5 శాతం,ఇందిరమ్మ ఇళ్లలో 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు.నల్లగొండ జిల్లాలో దివ్యాంగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా 112 రెట్రోఫిటెడ్ మోటార్ వాహనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇక ఒకే సంవత్సరంలో కార్ట్ బండ్లు,ల్యాప్‌టాప్‌లు, 5జీ మొబైల్స్,వీల్‌చైర్లు తదితర పరికరాలను భారీ స్థాయిలో అందించడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.వి కృష్ణవేణి,వార్డెన్ వెంకటరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ బాలయ్య, సిబ్బంది నవీన్,సునీల్, వెంకన్నపాల్గొన్నారు.

# ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలోని విద్యుత్ డిఈ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న ఆర్టిజన్లకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరములుగా ఆర్టిజన్లతో ప్రభుత్వం వెట్టిచారికి చేయించుకొని ఎన్నికల సమయంలో వారికి హామీలు ఇచ్చి ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయం అని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎండి మొయినోద్దిన్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్, కల్లు చరణ్‌రెడ్డి, రాజ మల్లయ్య, రమేష్‌రెడ్డి, లక్ష్మి పతి, యాదయ్య, జానుబాబా, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్సీ నర్సింగ్ ఉద్యోగం సాధించిన పేదింటి బిడ్డ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత 2024 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ నర్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి పట్టణానికి చెందిన పేదింటి బిడ్డ బీఎస్సీ నర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. పట్టణంలోని బంగారుగడ్డ 32వ వార్డుకు చెందిన చిలుకల అన్నపూర్ణ 2024 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 2వేల పోస్టులకు గాను నిర్వహించిన స్టాఫ్ నర్స్ పరీక్ష రాయగా ఇటీవల ప్రభుత్వం ఫలితాలు వెల్లడించగా 6వ జోన్‌లో ప్రభుత్వ కొలువు సాధించింది. ఈ సందర్భంగా చిలుకల అన్నపూర్ణ మాట్లాడుతూ తాను నల్లగొండలోని దీప్తి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి తన భర్త యాదగిరి ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకోకుండా సొంత ప్రిపరేషన్‌తో కష్టపడి చదివి పరీక్ష రాయగా 6వ జోన్‌లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ప్రభుత్వ కొలువు సాధించడం పట్ల కుటుంబసభ్యులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## అన్నదాతల ఆక్రందనలు పట్టని పాలకులు

**ప్రజాపక్షం/రామన్నపేట** : దేశానికి అన్నం పెట్టే రైతులు పాలకుల అసమర్ధ విధానాలతో నేడు అవస్థలు పడుతున్నారని సమస్యలు పోవాలంటే రైతులు సంఘటితంగా ఉద్యమించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల, అధ్యక్ష కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, తాడూరి కృష్ణయ్య, కందుల మల్లారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతిచెందిన సంఘటన శనివారం మండలంలోని తక్కెళ్ల పాడు గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు, మృతురాలి భర్త మల్సూర్ తెలిపిన వివరాల ప్రకారం తమ సొంత వ్యవసాయ భూమిలో శనివారం మిషన్‌తో వరికోత కోయిస్తుండగా విద్యుత్ స్తంభం నుంచి మోటార్‌కు సరఫరా అవుతున్న సర్వీస్ వైర్ అడ్డుగా ఉండడంతో ఎదురుగట్ల శంకరమ్మ(35) వెదురు కర్రతో పైకి లేపి పట్టుకోగా ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ జారిపడడంతో విద్యుత్ షాక్‌కు గురైందన్నారు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందిందన్నారు. కాగా మృతురాలికి కుమారుడు చరణ్ ఉన్నాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు రూరల్ ఎస్ఐ లక్ష్మ య్య తెలిపారు.

## నల్లగొండలో టిజిఐసి ఇన్నోవేషన్ పంచాయత్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) ఆధ్వర్యంలో నల్లగొండ ఐటీ టవర్‌లో శనివారం ఇన్నోవేషన్ పంచాయత్e కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ,యాదాద్రి, సూర్యాపేట జిల్లాల నుంచి 60 మందికి పైగా యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, గ్రామీణ ఆవిష్కర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, యువతలో ఉన్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడానికి ఇలాంటి వేదికలు దోహదపడతాయని తెలిపారు. టీజీఐసీ సీఈఓ మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడం లక్ష్యమని చెప్పారు.నిధుల సమీకరణ,వ్యాపార విస్తరణ,మార్కెటింగ్ వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శకత్వం అందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన మెంటార్లు స్థానిక ఆవిష్కర్తల ఆలోచనలను పరిశీలించి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రతిభకు ప్రోత్సాహం లభించడంతో పాటు, స్టార్టప్ సంస్కృతి జిల్లాలకు విస్తరిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు

**ప్రజాపక్షం/నిడమనూరు:** ఉపాధి హామీ చట్టంతో పాటు రైతు కూలీ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ఆరోపించారు.శనివారం మండల కేంద్రంలోనూ మండల పరిధి వెంకటపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిన కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం రైతు కూలి సంఘాలు,కార్మిక సంఘాలు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఉపాధి హామీ కూలీలతో కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను,సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి!

**ప్రజాపక్షం/హాలియా:** విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి పోలీస్ ప్రతిష్టను పెంచాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. హాలియా పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన వారికి శనివారం సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసులకు సముచిత స్థానం ఉందని దానిని మరింత పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. విధినిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుళ్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, నిడమనూరు ఎస్ఐ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావుపూలే జీవితం నేటి యువతకు ఆదర్శం









**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహాత్మ జ్యోతిరావుపూలే 199వ జయంతిని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం పట్టణంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజాప్రతినిధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్, బీసీ జేఏసీ నాయకులు ఉన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరెడ్డి నర్సిరెడ్డి, తలకొప్పుల సైదులు, మాలి కాంతారెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య, ముండ్లగిరి కాంతయ్య, బొప్పని నగేష్, దైద సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాగర్‌రోడ్డులోని పూలే విగ్రహానికి వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామలింగంతోపాటు డాక్టర్ జె.రాజు, పరుశురాం, గువ్వల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అనంతగిరి:** సమానత్వ సమాజ నిర్మాణంలో మహాత్మాజ్యోతిరావు పూలే కీలకపాత్ర పోషించారని బిఆర్ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షులు కలకొండ భరత్ అన్నారు. శనివారం మండలంలోని వాయిలసింగారం గ్రామంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిగామ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారపు



నరేందర్, వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** బడుగు, బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించి, మహిళలకు విద్యాబోధన కల్పించిన ఘనత మహాత్మాజ్యోతిరావుపూలేనని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, కలకోట్ల మల్లేష్, మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులుఉ అన్నపర్తి జ్ఞానసుందర్, గుడిపాటి సైదులు, దొంగరి గోవర్ధన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** భారతదేశపు అగ్రశ్రేణి సంఘ సంస్కర్తల్లో ఒకరైన మహాత్మాజ్యోతిరావు పూలే తరతరాలకు మార్గదర్శమని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దూళిపాళ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ లు అన్నారు. శనివారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో బిసి భవన్‌లో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేపూరి నర్సింహచారి, కొత్తూరి బ్రమ్మచారి, ఒట్టికూటి శ్రీనివాసగౌడ్, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ** :సమాజంలో కురుకపోయిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం, స్త్రీవిద్యను పోత్సహించిన సామాజీక విప్లవకారులు మహత్మజ్యోతిరావు పూలే అని బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఎస్‌కె నయీం అన్నారు. శనివారం శ్రీరంగాపురం సమీపంలోని ఏఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో పట్టణ పార్టీ అధ్వర్యంల నిర్వహించిన పూలే 199వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంపేట ఉపేందర్‌గౌడ్, కర్ల సుందర్‌బాబు, సంగిశెట్టి గోపాల్‌రావు, పిట్టల భాగ్యమ్మ, ఎస్ అబ్బు,కాసాని మల్లయ్యగౌడ్, చీమ శ్రీను, గొర్రె రాజేస్, కర్లపెంయింటర్ జానిపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని బిసి నేత దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య, రాపోలు నవీన్, మర్రి నాగేశ్వరరావు, చిలకరాజు శ్రీను, తాళ్లూరి సాయి, యడవల్లి అరుణ్ కుమార్, కొమర్రాజు వెంకట్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె:** మానవతకు ప్రతీక మహాత్మాజ్యోతిరావు పూలే అని పల్లెల పరివర్తన సోసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మ ణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పల్లెల పరివర్తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్శిటి నాయకులు యల్‌ఎన్‌రాజు, నవీన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి:** మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను దళిత బహుజన అణగారని వర్గాల ప్రజలు ఆచరించి తమ పిల్లలను విద్యను అందించినప్పుడే ఆయనకు అర్పిం చే నిజమైన నివాళి అని తుంగుతర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అర్వపల్లి జంక్షన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం, నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్, శిగ నసీర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సామాజిక, సమానత్వం, విద్యా విస్తరణ కోసం మహాత్మాజ్యోతిరావుపూలే చేసిన సేవలు అపారమని తెలంగాణ రాజ్యాధికార రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టేజానయ్యయాదవ్ అన్నారు. శనివారం టిఆర్‌పికార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌పి నాయకులు బందారపు నర్సయ్య, కొంగుల ప్రవీణ్, బెల్లంకొండ నీరజగౌడ్, లింగంయాదవ్, మామిడి అంజయ్య, కొన్నె మంజుల పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మహిళల విద్యాభివృద్ధికి అణగారిన వర్గాల హక్కుల కోసం మహాత్మాజ్యోతిరావు పూలే చేసిన పోరాటం ఈ సమాజానికి మార్గదర్శకమని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** మహాత్మాజ్యోతిరావు పూలే జీవితం నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక కార్యకర్త, గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన





ప్రశాంత్, అజీజ్‌మియా, బొమ్మ చిన్న వెంకన్న, కారింగుల సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రజాస్వామ్య తలుపులు తెరిచిన రాజనీతిజ్ఞుడు మహాత్మాజ్యోతిరావుపూలే అని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన సమితి కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సమితి నాయకులు బచ్చలకూర గోపి, బొమ్మగాని వినయ్‌గౌడ్, ఈశ్వర్ సింగ్, ఫరీద్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడు జ్యోతిరావుపూలే అని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మారిశెట్టి నివేదికలక్షాది లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని యంజిరోడ్డు సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని పూలే విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవరావు, డిఎస్‌పి ప్రసన్నకుమార్, డిటిడివో శంకర్, డిఎంవో నాగేశ్వరశర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సింహులు, ఎస్సీవెల్ఫేర్ అధికారి కొల్లి లత, టిఎన్‌జివో జిల్లా సెక్రటరీ దున్నా శ్యామ్‌పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహానీయులు జ్యోతిరావు పూలే అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తో కలిసి జ్యోతిరావుపూలే విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి మాట్లాడుతూ మహిళలు చదువుకుంటే వారి కుటుంబం, సమాజం,దేశం బాగుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంగిరేకుల నాగార్జున, డాక్టర్ ఊర రామ్మూర్తి, వాసు, మాజీ కౌన్సిలర్ పోలేబోయిన నరసయ్యయాదవ్ పాల్గొన్నారు.





## జానయ్య మృతికి సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్(కేతేపల్లి):** మండలంలోని భీమారం గ్రామానికి చెందిన కళంచర్ల జానయ్య మృతి చెందారు.శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు జటంగి నరసయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి బడుగుల రవీందర్ యాదవ్,జగన్ యాదవ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండల పరిధిలోని ఆల్వాల,కొంపల్లి, తిరుమలగిరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఓ వై. చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు.ఈసందర్భంగా కేంద్రాల్లో ఉన్న ధాన్యపు రాశులను పరిశీలించి,మార్కెట్‌కు ఎంతమంది రైతులు ధాన్యం తరలించారన్న విషయంపై రికార్డులను పరిశీలించారు.అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి(ఏఓ)తో మాట్లాడి,ధాన్యాన్ని త్వరగా సర్టిఫై చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజేశ్వరి, సీసీ శేఖర్,ఐకేపీ నిర్వాహకులు కలమ్మ,మాధవి,జ్యోతి,కామేశ్వరి,కనకమ్మపాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి 19న అర్హత పరీక్ష

**ప్రజాపక్షం/నిడమానూరు:** నిడమనూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి 2026/27 సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 19 న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి నిర్మల తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల10వ తేదీ నుండి ఆన్లైన్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహించ నున్నందున విద్యార్థులు నిర్ణీత సమయాల్లో ప్యాడు,హాల్ టికెట్,వాటర్ బాటిల్‌తో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె తెలిపారు.

## బిటిరోడ్డుపై వరికోత యంత్రాలు వెళితే చర్యలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వరికోత యంత్రాలు బిటిరోడ్లపై వెళ్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రైతులకు వరికోత యంత్రాల యాజమానులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వరి పంటల కోతల సమయంలో ట్రాకు కోత మిషన్లు బిటిరోడ్డుపై వెళ్లకుండా చూసుకోవాలన్నారు. వరికోత యంత్రాలు రోడ్డుపై వెళ్తే ప్రభుత్వం నిర్మించిన రోడ్లకు గుంతలు పడతాయని అన్నారు. ఎవరైన నిర్లక్ష్యంగా రోడ్లు డ్యామేజికి కారకులైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అనే పేరు తప్ప ఆసుపత్రిలో ప్రాథమిక మందులు సైతం లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ వ్యాధులకు కూడా మందులు లేవని చెప్పడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వైద్యులు ప్రిస్క్రిప్షన్ ఇచ్చి పంపించేస్తుండగా ఆసుపత్రి మెడికల్ స్టోర్ లో మందులు లేవు అనే సమాధానం మాత్రమే వినిపిస్తుందని రోగులు మండిపడుతున్నారు. దీంతో పేద ప్రజలు బయట ప్రైవేటు మెడికల్ షాప్ ల వద్ద అధిక ధరలకు మందులు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చామంటే కనీసం మందులు ఇస్తారు అనుకున్నాం కానీ ఇక్కడ పరిస్థితి మరోవైపు మందులు కొరతపై ఆసుపత్రి సిబ్బంది సరియైన సమాధానం ఇవ్వకపోవడం కూడా ప్రజల్లో అసంతృప్తి నెలకొంది . ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారి స్పందించి మందుల కొరతను నివారించి మెరుగైన వైద్య సేవల అందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిస్థితి కొనసాగితే పేదలకు వైద్యం ఎక్కడ దొరుకుతుంది అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల ముందు ఉంది. సరఫరా లోపం అంటూ తప్పించుకోవడం తప్ప మరేమీ లేదు. ఈ విషయంపై ఫోన్లో వైద్యాధికారితోమందుల కొరత పై వివరాలు తెలుసుకోగా మందులు ఉన్నవికానీ. స్టోర్ డ్యూటీ లో ఉన్నవాళ్ళకి తెలియక అలా చెప్పారని తెలిపారు.

## చెలరేగిన ప్లాస్టిక్ వ్యర్థాల మంటలు..తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెడుతున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున పొగలు వ్యాపించిన ఘటన శనివారం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నారాయణగిరి సమీపంలో ఉన్న పాలి ఇన్ఫో కామ్ కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వద్ద చోటుచేసుకుంది. కేబుల్ కంపెనీ కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం యజమాని చెప్పినట్లుగా కంపెనీలో ఉన్న వ్యర్థ ప్లాస్టిక్ సామాగ్రి,లోహ తీగలు ,కేబుల్స్ మెటీరియల్,ఇతర ప్యాకేజ్డ వస్తువులను గుంతల్లో వేసి తగులపెట్టారు.ఎక్కువ మొత్తంలో వేస్ట్ మెటీరియల్ ఉండటం వల్ల తొందరగా కాలిపోవాలని డీజిల్ చల్లే సరికి మంటలు చెలరేగాయి. ఎండాకాలం కావటంతో మంటలు ఎగసి పడ్డాయి.పొగలు అలముకున్నాయి.చుట్టుప్రక్కల ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలు గుడిసెలు ఉన్నాయి. వాటికి మంటలు అంటుకుంటాయేమోననే భయంతో ఫైర్ సేఫ్టీ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది గంటపాటు శ్రమించి మంటలను ఆర్పారు. ఎస్సై భాస్కర్ రెడ్డి కంపెనీ యజమాని ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చుట్టు ప్రక్కల ఉన్న ఇటుక బట్టీల యజమానులు కూలీలు భయాందోళనలకు గురయ్యారు. మంటలకు కరెంటు తీగలు కాలిపోయాయి. అప్రమత్తమైన విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. చేశారు. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యజమానిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఇటుక బట్టి యజమానులు కూలీలు.

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన అప్రమత్తతో సురక్షితమైన భవిష్యత్తు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** సైబర్ సెక్యూరిటీపై అవగాహన అప్రమత్తతో సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమని ఎవర్నార్త్ హెల్త్ సర్వీసెస్ ఇన్ఫర్మేషన్ ప్రొటెక్షన్ మేనేజర్ చైతన్య ఏమని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం సైబర్ సెక్యూరిటీ టూల్స్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఏసీఏస్ఈ, ఆఫీస్ ఆఫ్ డీవోఐఆర్ఇండస్ట్రీ రిలేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని, వాటిని అరికట్టడానికి అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ టూల్స్పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం థియరీకి పరిమితం కాకుండా, ప్రాక్టికల్గా టూల్స్ను ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నప్పుడే ఈ రంగంలో అద్భుతమైన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాడిని ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/భువనగిరి :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ పాలన ఆఫీస్ప జరిగిన దాడిని తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మద్ది వెంకట్ నర్సింహ్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం భువనగిరి జిల్లాలో విలేకరితో మాట్లాడుతూ మాట్లాడారు. ఏప్రిల్ 8, 2026న గ్రామ పాలన ఆఫీసర్ భూపాల్ విధి నిర్వహణలో భాగంగా భూమి పరిశీలనకు వెళ్లగా,కొంతమంది దుండగులు కళ్లలో కారంపొడి చల్లి దాడికి పాల్పడిన ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే అసోసియేషన్ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ మరియు పై అధికారుల సమన్వయంతో నిందితులపై కేసు నమోదు చేయించిన సందర్భంగా మెదక్ జిల్లా కమిటీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మధుసూదన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట:** రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శోభనాధపురం సర్పంచ్ కంచి మధుసూదన్ కు శాలువాతో సన్మానం చేసి,అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ , ప్రజా ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు,యువకులు, విద్యావేత్తలు అందరం కలిసి నియోజకవర్గం సాధించుకోవాలనే ఆలోచనతో ముందుగా సర్పంచ్లకు సన్మానం చేశారు.



## రామన్నపేట నియోజకవర్గ సాధనకై రణం చేద్దాం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక నియోజకవర్గంగా ఉన్న రామన్నపేటను నియోజకవర్గంనుండి తొలిగించడం,అప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ ఉన్న ప్రజలు అనేక పరిపాలనా, అభివృద్ధి సమస్యలను ఎదుర్కొంటున్నారని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్ యాదవ్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత నియోజకవర్గ కేంద్రాలు దూరంగా ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు,అభివృద్ధి అసమానంగా జరగడం ప్రజలకు సరైన ప్రతినిధిత్వం లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల అవసరాలు పట్టించుకోకపోవడం, రామన్నపేట ప్రాంతానికి ప్రత్యేక శాసనసభ నియోజకవర్గాన్ని పునరుద్ధరించి, ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రామన్నపేట నియోజకవర్గం సాధనకు ప్రతి ఒక్కరు సైనికునిగా,యువత, విద్యార్థులు,రాజకీయ నాయకులు,అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , లీడ్ గ్రూప్ ట్రైనర్ కే వెంకటరత్నం, అబాకస్, ట్రైనర్ సతీష్, ప్రవీణ్ లు హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు నాటికలు గేయాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, వనజ, సుగుణ, లావణ్య, మౌనిక, మాధవి, సరిత, స్వప్న, లక్ష్మి , రమాదేవి, చంద్రిక, సంగీత, మమత, మానస పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు సర్వేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,తిమ్మాపురం, లింగరాజుపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల,డిఆర్డిఏ ఏపీడి జంగారెడ్డి,తహసిల్దార్ లావణ్య,ఎంపీడీవో రాములు నాయక్,ఆర్ ఐ మల్లికార్జున రావు,సర్పంచ్ లు ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గడ్డి కోస్తూ కొడవలికి విద్యుత్ తీగ తగిలి విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోచంపల్లి ఎస్ హెచ్ ఓ ఎస్సు భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చినాలీ బాలరాజు(44) జూలూరు గ్రామ నివాసి. రోజు మాదిరిగానే ఉదయం గేదెల మేతకు పచ్చి గడ్డి కోసం పొలానికి వెళ్ళాడు. ఇంతకీ తిరిగి రాకపోయేసరికి మృతుని భార్య కల్పన పక్కింటి సీత ఆయిలయ్యతో పొలం దగ్గర చూడమని చెప్పగా ఆయన ముక్తాపూర్ గ్రామ చివరిలోని నర్సింహారెడ్డి పొలం దగ్గరికి వెళ్ళి చూసే సరికి,గడ్డి కోసే కొడవలికరెంట్ వైరు కి తగిలి , కరెంటు షాక్ తో చనిపోయినట్లు చెప్పారు. ఆమె కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వెళ్లి ,తన భర్తనీ చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ విషాదంలో మునిగిపోయింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫూలే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: విద్యతోనే జీవితాల్లో సుస్థిర మైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే జీవితం అందిరికి ఆదర్శమని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జ్యోతిరావుపూలే 199వ జయతి సంద ర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో యర్రబెల్లి దుర్గయ్య, సావిత్రి, మంజుల, సత్యప్రకా శ్‌నాయుడు, బంటు సైదులు, సత్యం, లలిత, సంధ్య, లక్ష్మమ్మ, పావని, హిమబిందు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘణంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో, మహానీయులు విగ్రహాల దగ్గర చైర్మన్ పందిరి గీతారమేష్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. 1వ వార్డు శివనేనిగూడెంలో వివిధ కుల సంఘనా యకులు, సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో కూడా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమా లలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సై దులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవదాసుపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**; మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం నేటి తరానికి ఆదర్శం అని కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోనియాల మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య అన్నారు. శనివారం పూలే జయంతిని పురస్క రించుకొని చింతకుంట్ల గ్రామ పంచాయతీ డిఎం కుంట లలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈకార్యక్రమంలో మేదరి ప్రసాద్, దాసరి యాద గిరి, వరికుప్పల వెంకటయ్య, కున్‌రెడ్డి శ్రీను, సహదేవులు, కొర్ర తండా సర్పంచ్ సేవానాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలం లోని ముత్తిరెడ్డిగూడెం లో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి గ్రామ ప్రజలు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, ఎమ్మార్పీ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఛాడ శశిదర్ రెడ్డిపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మేళ్లచెరువు**: సామాజిక సమానత్వం కోసం, మహిళల విద్య కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతిరావుపూలే చేసిన కృషి మరువలేనిదని ఎంపిడివో కార్యాలయ అధికారులు అన్నారు. శనివారం ఎంపిడివో కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి వేడు కలను నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** అణగారిన వర్గాల విద్యాప్రదాత, సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను శనివారం పెన్‌పహడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గుడపూరి రవి, మొలుగూరి నాగేంద్రబాబు, గండికోట లింగస్వామి, వగ్గు ప్రవీణ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** మహాత్మ జ్యోతిరావు పూలే వేడుక లను మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం తో పాటు గ్రామపంచాయతీ కార్యక్రమంలో ఘనం గా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బియస్‌పి జిల్లా నాయ కులు పుట్టల దినేష్,ఉపసర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మధు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** మహాత్మా జ్యోతిరావు పూలే



199వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు అధ్య క్షులు ఎన్‌విటి, స్థానిక బస్టాండ్ వద్ద పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, పంతులాల్, అమర్, సురేష్, శ్రీని



వాస్, బిసి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ మధు, అజయ్‌చంద్ర, జగ్గదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య,ప్రభు, రమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి**: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తానందు శనివారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ కోరే కిషన్,త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్,అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్య క్షులు కోరే సాయిరాం,ఎంఆర్‌పిఎస్ నాయకులు బుషిపాక



నర్సింహా,ఆశా వర్కర్ యూనియన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్** :మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను అఖిలపక్షాలు,బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్య దర్శి పిడిగం నాగయ్య ముదిరాజ్ హాజరయ్యారు. ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ ఇరిగి లక్ష్మీ,గంగయ్య,బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు చెవ్వ నాసర్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే జీవితం స్పూర్తి దాయకమని బిఆర్‌ఎస్







జిల్లా అధ్యక్షుల్లు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకు మార్ తెలిపారు.జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా శని వారం డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్‌రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్**: నగరంలోని క్లాక్ టవర్



సెంటర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే. పర్వతాలు, తెలం గాణ రైతాంగ వేదిక రాష్ట్ర కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్** : వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు.శనివారం స్థానిక మెయిన్ సెంటర్ లో మహాత్మా జ్యోతిరావ్,గోవింద్ రావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధన దిశగా నిరంతరం కృషి చేయాలని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బహుజన మహాసభ ఆధ్వర్యంలో : బహుజన మహాసభ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా కన్వీ నర్ చెట్టుపల్లి కాశీరాం,బీసీపీ జిల్లా నాయకులు బోల్లి కొండ లింగయ్య, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి,హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు గడ్డం వెంకటరమణ పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక పోరాటాలు

మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో దేశంలో సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ కృషి చేస్తుందని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ పేర్కొన్నారు. శనివారం రాఘవరెడ్డి భవనంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/నిడమనూరు**: సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను నిడమనూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో మహనీయుడు సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే 200వ జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం బీసీ సంఘం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగ స్వామి, సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య, చిలువేరు అంజయ్య, దుబ్బాక భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కత్తుల లక్ష్మయ్య, బి ఆర్ఎస్ నాయకులు నరి నరసింహ, గణం నరసింహ బీసీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిభా పూలే అని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కొని యాడారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మి కుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగ ణంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు నర్సింగరావు రమాదేవి పుషాలీల బోయపల్లి శ్రీని వాస్ సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు వడ్డేపల్లి యాదగిరి వెంకటమ్మ అంజమ్మ లక్ష్మి సలమ్మ మనోహర కవిత కొమ్ము లక్ష్మి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రం లోని పలు గ్రామాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ విశ్రాంతి భవనంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వ ర్యంలో పులే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామ ఉపసర్పంచ్ మోటి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, జిందా కాంగ్రెస్ కార్యనిర్వాహన కార్యదర్శి బృందాల నరసింహపాల్గొన్నారు.

**వెల్లంకి:** వెల్లంకి గ్రామంలో ఈడెం రాధా శ్రీనివాస్,నాలు గవ వార్డులో వార్డు మెంబర్ ఆదిజాంబవ యువజన సంఘం అధ్యక్షుడు సండ్ల లింగయ్య పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**కుంకుడుపాముల** : కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాతి పరుశురాములు గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఫిలింనగర్ లోని పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**శోభనాద్రిపురం** : గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ పులే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/ఆలేరు:** స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వ ర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు పరిగె రాములు, వాకర్ అసోసియేషన్ గౌరవ సభ్యులు మంగ నరసింహులు హాజరయ్యారు.

